నమస్తే తెలంగాణ

జోగులాంబ గద్వాల వనపర్తి

3 | మహబూబ్‌నగర్, శనివారం 16 మార్చి 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY




ఎయిర్‌పోర్టులో..



బీఆర్‌ఎస్ శ్రేణులకు అభివాదం చేస్తూ..

# ఈడీ.. అక్రమ దాడి

## ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై భగ్గుమన్న బీఆర్‌ఎస్ శ్రేణులు

### తెలంగాణవ్యాప్తంగా నిరసనలు.. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు



బంజారాహిల్స్‌లో ఇంటి వద్ద అభిమానులు, శ్రేణులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ కవిత, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అక్రమంగా అరెస్టు చేయడంపై శుక్రవారం తెలంగాణవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. బీఆర్‌ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. కవిత అరెస్టు అక్రమమంటూ..ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతకుముందు బంజారాహిల్స్ రోడ్ నం. 14లోని కవిత ఇంటికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సెక్రటరీ జనరల్ కేశవరావు, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్‌రెడ్డితో పాటు కార్యకర్తలు, అభిమానులు భారీగా చేరుకున్నారు. కవితను అరెస్టు చేసి తీసుకెళ్తుండగా వాహనాన్ని కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు లాఠీచార్జి చేసి..చెదరగొట్టారు. ఈ క్రమంలోనే భారీ బందోబస్తు మధ్య ఎమ్మెల్సీ కవితను శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు తరలించి అక్కడి నుంచి ఢిల్లీకి తీసుకెళ్లారు.





ఎమ్మెల్సీ కవిత నివాసం వద్ద ..



ఎమ్మెల్సీ కవిత ఇంటి వద్ద బీఆర్‌ఎస్ శ్రేణుల నినాదాలు



జనగామ చౌరస్తాలోని రసనతె లుపుతున్న మున్సిపల్‌చైర్ పర్సన్‌జ మున,కౌ న్సిలర్లు,బీఆ ర్‌ఎస్‌నా యకులు



జగిత్యాల జిల్లా కేంద్రంలో తహసీల్ చౌరస్తాలో పీఎం మోదీచి త్రపటాన్ని దహనం చేస్తున్నబీఆ ర్‌ఎస్‌నా యకులు



భువనగిరిలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



నిజామాబాద్‌లో పీఎం మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, భారత జాగృతి ప్రతినిధులు



కుమారుడికి ధైర్యం చెబుతున్న ఎమ్మెల్సీ కవిత





